SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సోమసుందరకవి, సత్యవోలు

శ్రీరాజశేఖర శతకము

చెన్నపురి, 1926

Record no. 665

Sōmasundarakavi, Satyavōlu

Śrīrājaśēkhara śatakamu

Cennapuri, 1926

Record no. 665

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సోమసుందరకవి, సత్యవోలు.

శ్రీరాజశేఖర శతకము / సత్యోవోలు సోమసుందరకవికృతము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1926.

28, (4) p. ; 16 cm.

Record no. 665

Sōmasundarakavi, Satyavōlu.

Śrīrājaśēkhara śatakamu / Satyōvōlu Sōmasundarakavikṛtamu.- Cennapuri : Vāviḷḷa Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1926.

28, (4) p. ; 16 cm.

Record no. 665

35 mm microfilm

Image placement: IA IIA IB IIB   Date filming began: 25 January, 2006

Roja Muthiah Research Library
3rd Cross Road, C P T Campus,
Taramani, Chennai - 600 113, India.

శ్రీరస్తు.

శ్రీ రాజశేఖర శతకము

సత్యవోలు సోమసుందరకవి ప్రణీతము.

55

ని. వి. [illegible] స్మారక గ్రంథాలయం
[illegible] 9195
[illegible] చెన్నపురి:

వావిళ్ల. రామ[illegible]లు అండ్ సన్స
వారిచే ప్రకటి[illegible]

1926.

All Rights Reserved.

Rs. 2-00 0

Maximum light given.

శ్రీరస్తు.

శ్రీరాజశేఖరశతకము.

సత్యవోలు సోమసుందరకవికృతము.

సి. పి. బ్రౌను స్మారక గ్రంథాలయం,
ప్రవేశ సంఖ్య
తేది
కడప - 516 002

చెన్నపురి :

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

1926.

All Rights Reserved.

PRINTED AT
THE 'VAVILLA' PRESS
MADRAS—1926.

పీఠిక.

ఈరాజశేఖరశతకము చంపకోత్పలమాలికలతో రచింపఁబడిన యుత్తమశతకము. ఇది రచించినకవి సత్యవోలు సోమసుందరకవి. ఈయన నియోగి బ్రాహ్మణుఁడు. వేంకటరాయ మంత్రిపుత్రుఁడు. "శాంకరీవరపరిలబ్ధసారమృదువాక్కలితాతతగీతసాహితీపరిచయుఁడన్" అను శతకపద్యభాగమువలన నీకవి సంస్కృతాంధ్రభాషలయందె గాక సంగీతవిద్యయందుఁ గూడ నిపుణుఁడని యెఱుంగనగును.

కొలఁదిగ నీతిపద్యములున్నను మొత్తముమీఁద నీరాజశేఖరశతకము భక్తిరసశతకములలోనొక్కటి. ఇందు తొలుతగలపద్యములు కొన్ని యంత్యనియమముతోడను గొన్ని ముక్తపదగ్రస్తముగ వ్రాయఁబడియున్నవి. కవిత నిరర్గళధారాశోభితమై మనోహరముగానున్నది. కులశేఖరాళ్వారులు చెప్పిన ముకుందమాలయందలి యీక్రిందిశ్లోక మీశతకమున 87-వ పద్యమునఁ గలదు.

శ్లో॥ కృష్ణ త్వదీయపదపంకజపంజరాంత
మద్యైవ మే విశతు మానసరాజహంసః ।
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః
కంఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే.

ఈశతకకర్త ప్రకృతము సజీవిగా నున్నాఁడు. ఈయన వచనకాందబరి లోనగుగ్రంథములు రచించెను. కవిత మృదుమధురము. కవి శతకమున 'సారెకు ముద్దుగుల్కెఁడు లసత్కవితామృదులత్వమున్ సుధాధారలు చిల్కుపల్కులను దారపుభక్తియు నాకొసంగ రారా' యని చెప్పికొనినటుల నీశతకమునందు మధురశైలియు భక్తిరసభావములు నీశ్వరానుగ్రహమున గడించెనా యని శతకమునందలిపద్యములు చదువునపుడు తోఁపక మానదు. కవినివాసము గోదావరిమండలమునందలి యుప్పాడకొత్తపల్లియని తెలియుచున్నది.

మే మీయుత్తమశతకమును ముద్రించుకొనుట కవకాశము నొసంగి మాయుద్యమమునెడ సానుభూతిఁజూపిన యీశతకకర్తయెడఁ గృతజ్ఞులము. ఆధునికశతకవాఙ్మయమున నిట్టి విలువగల శతకములు చాలతక్కువగా నున్నవనుట యత్యుక్తి కాఁజాలదుగాన నీశతకము నుత్సాహముతోఁ బ్రచురించినారము.

ఇట్లు,

చింతాద్రిపేట, చెన్నపట్నం. 16-4-26.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీరస్తు.

శ్రీరాజశేఖరశతకము.

ఉ. శ్రీకర దాసమానసవశీకర హైమవతీముఖాబ్జశో
భాకర సత్ప్రభాకర కృపారసపూరిత మంజువాక్సుధా, శీకర వైరిభీకర విశేషలసద్గుణరత్నపాళిర, త్నాకర సర్వలోకసముదారదయాకర రాజశేఖరా. 1

ఉ. ఈశ జగత్ప్రకాశ నమదింద్రదిగీశ శరీరకాంతిసం, కాశ నిశేశకాశ ధృతకాశ గిరీశ ధరాదిసర్వభూ, తేశ నిశాటనాశ జగదీశ విలుంఠితకర్మపాశ గా, రీశ వియత్సుకేశ పరమేశ కృపాకర రాజశేఖరా. 2

ఉ. రాజత ధారుణీధర విరాజిత భూరిసువర్ణదుర్గస ద్రాజ సురారినాగమృగరాజ పదానతభక్తియుక్తగో, రాజ యశోజితాబ్జఫణిరాజ సఖాంచిత రాజరాజరా, రాజులకెల్ల నీవెగద రాజవు శ్రీకర రాజశేఖరా. 3

ఉ. తారగిరీంద్రధామ ధృతతారకనామ సురాద్రిధీమ సం, పూరితభక్తకామ పరిపోషితదేవలలా

మ దానవ, ద్దారుణశత్రుభీమ గజదానవదానవి
రామ శేఖరా, కారశిరస్థసోమ కృతకామ మహే
శ్వర రాజశేఖరా. 4

చ. భవలతికాలవిత్ర నతపాపవిమోచనసూత్ర సార
సో, ద్భవదివిజేశ్వరాదినుతిపాత్ర త్రినేత్ర గుణ
త్రయోల్లస, ద్భువననిదానచిత్ర ఘనపుంగవపత్ర
పవిత్రసత్కథా, శ్రవణపతీకళత్ర ఘనసార య
శోభర రాజశేఖరా. 5

ఉ. అంగజగర్వభంగ శరదభ్రశుభాంగ విలోలస
త్కృపాపాంగ నగాత్మజాహృదయపంకజభృంగ
యశోజితేంద్రసా, రంగ దయాంతరంగ జలరాశి
నిషంగ మహీశతాంగ శ్రీ,పుంగవరాడ్తురంగ
ఘనపుణ్యగుణాకర రాజశేఖరా. 6

చ. సరసిజజామరేంద్రముఖసన్నుత దివ్యలసచ్చరిత్ర
భీ, కరదురితౌఘకాననికాయవినాశన వీతిహో
త్ర భా, స్వరఘనసారగాత్ర విలసన్మతిహైమవతీ
కళత్ర కీ, న్నరగణరాజమిత్ర వరనాకధునీధర
రాజశేఖరా. 7

చ. హితకవితాభిలాష సుకవీశ్వరపోష మనోజ్ఞవేష
సం, తతపరితోష దాసజనతాకృతదోష తమిస్ర
పూష సం, భృతఫణిరాజభూష సరసేందుక

రాంచితమంజుభాష సం, హృతరిపువర్గరోష నత
హృద్వరమందిర రాజశేఖరా. 8

ద. సురగిరిచాప దివ్యతనుశోభితభోగికలాప పార్వ
తీ, కరమణివల్లకీమృదులగాననినాదపరీతమాధు
రీ, భరసరిదంతరీప మునిభావితభాసురచిత్స్వ
రూప సా, దరసరసానులాప నిజదాసదయాకర
రాజశేఖరా. 9

ఉ. మంజులభక్తలోకకృతమానిత గానరసానుకూల
స, ద్రంజితకంజజాదికపరాత్పరతత్వపరార్యజాల
ద్వి, డ్భంజనపాటవాంచిత విభాసురకోటిలసత్త్రి
శూల స, త్పుంజహృదబ్జఖేల నతభూరికృపాకర
రాజశేఖరా. 10

ఉ. పన్నగరాజకంకణ ప్రపన్నజనావన భక్తియుక్తి
సం, పన్నసమత్కవీంద్రభవపాపవిమోచన దేవ
తాధిరా, ట్సన్నుతప్రోల్లసచ్చరణ సాగరతూణ
రమేశబాణ యా, పన్నజనార్తిసంహరణ భవ్య
కృపాగుణ రాజశేఖరా. 11

చ. నిగమసమూహఘోట బలనిర్జిత ఘోరనిశాట
పాపహృ, ద్గగనతరంగిణీకుముదకాండముదావ
హచంద్రికాధగ, ద్ధగితదిశాంతరాళహిమధామ
కిరీట ప్రసన్నఖేటభ, ద్రగరజతాద్రికూట నగ
రాజసుతేశ్వర రాజశేఖరా. 12

చ. తొలుతను విఘ్ననాయకుని దోరఁ బ్రభక్తిఁ దలం
చి భారతీ, లలనకు మ్రొక్కి లక్ష్మికిఁ జెలంగుచు
నంజలిఁ జేసి నెమ్మదిన్, గులుకుచు సర్వమంగళను
గొల్చి పితామహు నెంచి యారమా, కలితు ను
తించి నేఁడు శతకం బొనరించెద రాజశేఖరా.

చ. వలనుగ రాజతాద్రియు నివాసము హేమన
గంబు చాపమున్, గలధనినైన నీకు మరి కాన్క
లికేమి యొసంగువాఁడఁ జె, న్నలరఁగఁ జంపకోత్ప
లసుమావళులన్మధుబిందుబృందముల్, జిలుకఁ
గఁ గూర్చి నీ కిడెదఁ జేకొను శ్రీకర రాజశేఖరా.

ఉ. సారెకు ముద్దుగుల్కెడు లసత్కవితామృదుల
త్వము న్సుధా,ధారలు జిల్కు పల్కుల నుదార
ప్రభక్తియు నాకొసంగ రా,రా! రజతాద్రివాస!
నగరాజసుతాహృదయేశ సాహితీ, సారమెలర్ప
నీమహిమ సన్నుతిచేసెద రాజశేఖరా. 15

ముక్తపదగ్రస్తచంపకము.—

సరసకవీంద్రసన్నుతలసత్పదసారస సారసాంబకా,
పరిమితబాహువిక్రమనివారణ వారణదైత్యఖం
డనో, త్కరకరలగ్నమేరుగిరికార్ముక కార్ముకసక్త
భార్గవీ, వర వరబాణ బాణహతపాపపురాసుర
రాజశేఖరా. 16

చ. పలుమరు శబ్దగుంభనలు భవ్యసుధారసబిందు
బృందముల్, జిలికినరీతి వాగ్రచనచే సుకవిత్వ
మొనర్ప నేర్చియు,జ్జ్వలభవదీయపాదనుతిసల్పని
జన్మము జన్మమే మహీ, స్థలి నటుగాన నిట్టికృతి
సల్పెద శ్రీకర రాజశేఖరా. 17

ఉ. నారదముఖ్యసన్నుత సనాతన తావకసత్కథా
సుధా, వారిధినంతయున్ దవిలి పానము సేయఁగ
నెవ్వఁడోపు భా, గీరథినీరముల్ గరు లొగిన్
మశకంబులు గ్రోలుచుండవే, కూరిమి తృప్తి
యున్ దులగగోత్రసుతావర రాజశేఖరా. 18

చ. తరికిట తాంధణాంకిణతతఝ్ఝణుతద్ధిమితారితక్కు
ఝుం, తరి యని తాళలీలల మృదంగ ధిమిద్ధి
మినిక్వణార్భటిన్, సరిమపధల్ క్రమాక్రమత
సల్పుచుఁ బొల్పగురీతి శుద్ధసా, వురి నిదె గీతి
సేతు భవదుత్తమనామము రాజశేఖరా. 19

చ. కురువక మాధవీ వకుళ కుంద శిరీష లవంగ
యేలకీ, సరళలతా వితాన ధర సారస పాటల
జాల మాలతీ, గురుతర పారిజాత నవకోరక
చారులతాంత భూజనుః, పరివృతరాజతాద్రిమ
ణిభాస్వరమందిర రాజశేఖరా. 20

ఉ. చారు నమేరు నీప హరిచందన నింబ కదంబ

జంబు జం, బీర మధూక బిల్వ కరవీర తమాల
రసాల సాల మం, దార మహామహీరుహావితాన
విరాజితరాజతాద్రిసం, చార శుభప్రచార భవ
సాగరనాధర రాజశేఖరా. 21

ఉ. సారస చక్రవాక విలసత్కలహంస జలాటకు
క్కుటీ,వార విహార ధీరసురవారవధూకుచలిప్త
చందనో, దార మృగీమదాతిపరిధావనగంధిల
వాః ప్రపూరకా, సారపరీతరౌప్యగిరిసన్మణిమం
దిర రాజశేఖరా. 22

చ. లలితమృదంగవాదనక లాతతనాదఘుమంఘు
మిన్ శ్రుతుల్, గలయుచు రంగురక్తియును గ్రా
లలయాతతగీతసాహితీ, కలనఁ జెలంగఁ బాదము
ల గజ్జెలుకట్టి ప్రదోషతాండవం, బలర నొనర్చు
నట్టి త్రిపురాసురసంహార రాజశేఖరా. 23

చ. నిటలతటాంజలిప్రణతనీరజగర్భశిరఃకిరీటసం, ఘ
టితమసారనీలరుచికాండమదాళిపరంపరాంచితో
ద్భటభవదీయపాదనవపంకజయుగ్మము సర్వసంప
దల్, పటుతరలీలఁగూర్చు నిజభక్తులకిద్ధర
రాజశేఖరా. 24

ఉ. సారయశోజితాబ్జఘనసార తుషార పటీర హీర
మం, దార శతార తార దర తారక పారద

నారదాభ్రకా, సార మరాళ హార శర శారద
నారద శారదా సుధా, సార దయాకరా వినత
సన్మునిశేఖర రాజశేఖరా. 25

చ. లలితకటాక్షవీక్షణకలాపముచేఁ జెలువొందు
మోమునన్, గులికెడు మందహాస మది కోరి
శిరస్థితచంద్రచంద్రికల్, గెలువఁగ నేగులీలఁ
దులకింపఁగఁ దానకసమ్మదప్రభా, కలితకలావి
లాస మెదఁ గాంచెద శ్రీకర రాజశేఖరా. 26

ఉ. సారలవంగ సత్క్రముక శారదసార సమేతకప్ర
వీ,టీ రసభార గంధవహడింభకవార విరాజితాన
నాం, భోరుహ వల్లభారచితభూరివిలాసకలాప
దీపనో, దారరతిప్రచార నిజదాసదయాకర
రాజశేఖరా. 27

ఉ. సాంకవగంధసార ఘనసార మృగీమద రేణుగం
ధివా, మాంకకుచోత్తరీయజనితాంచితశీతల
వాతధూతమా, నాంకవిలాసకేళిజనితాయతని
ర్మలఘర్మబిందుబృం, దాంకితదేహజశ్రమనిరామ
యవిక్రమ రాజశేఖరా. 28

ఉ. నాయకతావకీనగళనైల్యము సన్మదషట్పదభ్ర
మన్, జేయునటంచు శాంకరి హసింపఁగఁ జంప
కనాసవీవు నీ,కీయెడ నట్టిభ్రాంతిగలదేయనినవ్వ

చుఁ బ్రాణనాయకిన్, డాయఁగఁ జేర్చి ముద్దిడఁ
గడంగెదు శ్రీకర రాజశేఖరా. 29

చ. కలువలదండలు న్వాలె నిగారఁపుమిన్కుల నీను
పేరులన్, గళమునఁ బూనినాఁడవని గౌరి రహి
న్బరిహాససూక్తులన్, బలుకఁగఁ గల్వదండ
లనవచ్చును నీచిఱునవ్వువెన్నెలన్, గులుకునటం
చుఁ బల్కెదవు కూర్మి దయాకర రాజశేఖరా.

చ. గళముననొప్పు నబ్బెడఁగుకప్పుమరాళిని దెప్ప
గా మహో, జ్జ్వలదరహాస మెల్లెడలఁ జల్లని వె
న్నెలనిగ్గుఁ గుప్పగాఁ, జిలుకలువల్కురీతి సుధఁ
జిల్కఁగఁ బల్కెడు గౌరిముద్దుప, ల్కులగమి
యొప్పఁగా మిగులగుల్కెడు శ్రీకరరాజశేఖరా.

ఉ. కీర మయూర కోకిల శుకీ కలహంస శకుంత శారి
కా, వార కలధ్వనుల్ గలిగి భాసిలుచుండెడు
పువ్వుఁదోఁట వి, స్తారపురాకృతాతిభవతారక
తావకసత్కథాసుధా, ధారలు గ్రోలుపాట
యు ముదంబిడు శ్రీకర రాజశేఖరా. 32

చ. సుర లతిభీతులై శరణుఁజొచ్చిన వారల నాదరిం
చుచున్, మురహరుని న్వసుంధరను భూరిమహీ
ధరమున్మహాంబుధిన్, శర మరదంబు చాపము
నిషంగము గాఁగ ధరించి యాజిలో, సురవడిఁ
ద్రుంచితౌర త్రిపురోద్ధతదైత్యుల రాజశేఖరా.

ఉ. తావకసంస్తవార్హలలితంబగు వాక్ఫణితిన్ గవు
ల్ ధనా, శావశులై కదర్యమదశాలినృపాలుర
పాలుసేతు రా,హా! వియదాపగాసలిల మబ్బిన
పట్టున నింబభూజమున్, వావిరి ముంచి పెంచు
నలబాలిసులట్లను రాజశేఖరా. 34

చ. రసమును గుర్తెఱుంగఁ డతి రమ్యకవిత్వముఁ
జూచి మెచ్చలే, డసహన మొంది గుందు న
హాహా! సువికత్వమొనర్ప లేడస,ద్వసరము సేయు
నట్టియవివేకికిఁ బాండితియుండుగాక యి,వ్వసుమ
తియందు నిందులకుఁ బాలగు సాతఁడు రాజ
శేఖరా. 35

ఉ. కొండెముసెప్పఁ బండితుఁడు కొండొక విద్య
నెఱుంగఁ డెంతయు,న్మొండితనంబు మెండు గడు
మూర్ఖుఁ డనార్యుఁడు తిండిపోతు నీ,చుం డతిబు
ద్ధిహీనుఁ డగు సోమరి సత్కవినింద సేయుచో,
నుండఁడు క్రిందుమీఁదుల నహో రిపుభీకర
రాజశేఖరా. 36

చ. పరులకు విద్యనేర్పుటకుఁ బాల్పడఁ డొక్కెడఁ
జెప్పనేనిఁ దా, మరుగిడి తెల్పు మత్సరుఁ డమా
న్యుఁడు పల్కినపల్కు నిల్పఁగా, దొరకొనికయ్య
మాడుటకె తగును గుచ్చితుఁ డట్టివానికీ,

ధరను బ్రతిష్ఠ లేదుగద దాసవరప్రద రాజ
శేఖరా. 37

ఉ. మానితగీతరీతియును మందరమధ్యమతారకం
బులుఁ, దాన వితానసంగతులుఁ దాళగతుల్
గడురంగురక్తియుఁ, గానని వానిఁ గానము
సుగంధవిహీనతఁ జెందునట్టి యా, సూన మపా
త్రదానమును సొంపువహింపదు రాజశేఖరా. 38

చ. మనమున నొక్కతీరు పలుమాటల పైకొకరీతి
చేయఁబూ, నిన దొకదారిగా నిటుల నీతిదొలం
గి మెలంగువారితో, జను లతిమైత్రి సల్పుదురు
సద్గుణధుర్యుని నిష్ప్రయోజకుం, డనుచును
గంటఁజూడ రహహా! సుగుణాకర రాజశేఖరా. 39

చ. విరివిగ నోటఁ దా ననుభవించక దీనుల కివ్వన
ట్టివాఁ, డటెముటే భూమియందిడినయర్థ మనర్థ
కమౌఁ జుమీ తుదిన్, మరుగునఁ డాగియుండి
మధుమక్షికముల్ దగఁగూర్చు తేనెదా, బరులకుఁ
జెందురీతి నగుభవ్యగుణాకర రాజశేఖరా. 40

చ. సతతము యాచకావళికి సారధనంబిడుచో వదా
న్యుఁడౌ, చతురుఁడు తక్షణం బొసఁగ సయ్యన
లేదని తెల్పువాఁడౌ బల్, చతురతరుండు లేద
నఁడు జాలము సేయుచు నిచ్చురీతి సం, తతమును
ద్రిప్పువాని యభిధానము గానము రాజశేఖరా.

ఉ. కోరికతో ధనాఢ్యుఁడని కుత్సితు నల్పుని దుష్ట
చిత్తునిన్, జేరినవార లీప్సితము జెంది సుఖింపరు
హానిఁగాంతు రా, చారుఫణాగ్రభాగవిలసన్మణి
రాజము గల్గి వెల్గినన్, గ్రూరభుజంగముఁ గవ
యఁగూడునె శ్రీకర రాజశేఖరా. 42

చ. నరులు స్వదేహశోషణ మొనర్చిన దాననె ముక్తి
గల్గునం, చరయుదు రెంతవింత యహహా! యవి
వేకము వారినొంచు ని, ద్ధర నొకపుట్టపై మిగు
లఁదాడనసేయఁగ నంతమాత్రన, య్యురగ మణం
గునే నతదయోదయ శ్రీకర రాజశేఖరా. 43

ఉ. భూతి శరీరమంతటనుఁబూసి జటాజినవల్కలాం
గుఁడై, శీతజలాతపాదుల వసించుచు వేషము
బూను దాంభికుం, డాతతభక్తియుక్తుఁడగు నప్ప
రతత్త్వపరు న్వలెన్ మహా, భూతపతీ! భవత్పద
ముఁ బొందునె శ్రీకర రాజశేఖరా. 44

చ. విమలతరప్రబోధముగ వేదము శాస్త్రపురాణ
పుంజముల్, గ్రమమున నభ్యసించి యటఁ గర్మ
విమోహితుఁడై జనాళికిన్, శ్రమఁగొని బోధసే
యుచును సత్పరతత్త్వము గానలేఁడు దా, నమరి
యుం దర్వీపాకరసమాననికైవడి రాజశేఖరా.

ఉ. ధీరుఁడు భక్తికల్గి భవదీయకృపావశుఁడౌట శాస్త్ర

ముల్, గోరి పఠించి సారమును గూరిమిమీఱ
గ్రహించి పిమ్మటన్, ధారుణి కర్షకుం డెటుల
ధాన్యము నెంచి పలాలసంహతిన్, దూరము సేయు
నట్టిగతిఁ ద్రోయును శాస్త్రము రాజశేఖరా. 46

చ. అనిశము లంతరాయము లనంతములై విలసిల్లు
శాస్త్రముల్, మనుజులకాయువల్పము సమర్థతఁ
గల్గుటదెట్లు గావునన్, ఘనమగు శాస్త్రసారము
ను గైకొను ధన్యుఁడు నీదు సత్కృపన్, వన
మున దుగ్ధ మంచవలె భక్తియుతాదర రాజ
శేఖరా. 47

చ. శిరమువహించుఁ బువ్వులను జెల్వుగ నాసిక యా
సుగంధమున్, గురుమతితో గ్రహించు నధికుం
డొకఁడెయ్యెడ సర్వశాస్త్రముల్, దొరకొని తాఁ
బఠించుఁ గడుఁ దోరపులీలఁ దదర్థమాత్మలో,
నరసి సుఖంబు నొందెడుమహాత్ముఁ డొకం డిల
రాజశేఖరా. 48

చ. హరియనుచున్ హరుం డనుచు నంబుజగర్భుఁ
డటంచుఁ గొందఱీ, వరుసను బల్కుచున్ బ్రకృతి
బద్ధులు గావున జ్ఞానహీనులై, పురికొని వాద
మొందెదరు మువ్వురి కవ్వలమూలమా పరా,
త్పరు నవికారుఁ గాంచునదె తత్త్వము శ్రీకర
రాజశేఖరా. 49

చ. హరియొ హరుండు శ్రీధరపురారుల కైక్య మ
టంచు వేదముల్, మొరలిడుచుండఁగా వినుచు
మూఢత భేదము సేయనేల దు, ర్భరమగునయ్య
విద్య నెడవాపి పరాత్పరతత్త్వ మూను సు,స్థిర
మతిఁ దా సుఖించును సుధీజనతాదర రాజ
శేఖరా. 50

చ. తనువు మనంబు ప్రాణములుఁ దద్దయు నింద్రియ
జాల మైక్యము, న్దనరఁగఁ జేసి భక్తిఁ గొని తావక
పాదసరోజచింతనం, బునఁ గడు మోద మొందు
ఘనపుణ్యుఁ డొనర్చిన సర్వధర్మముల్, బొనరఁగ
నీకొసంగుచును బొందు భవద్గతి రాజశేఖరా.

ఉ. పావన తావకాంఘ్రియుగభావనయ న్వరసూర్య
దీప్తి లే, కేవరున్ దమఃపటల మేగును గేవల
శబ్దబోధచేఁ, బోవున దెంతయు న్విరతిఁ బొందునె
చీఁకటి దీపవార్తచేఁ, గావున నీదుభక్తి గొనఁ
గావలె శ్రీకర రాజశేఖరా. 52

చ. వ్రతములు దేవపూజ లుపవాసములున్ బహు
దానధర్మముల్, గ్రతువులు తీర్థయాత్రలును
గన్గొన వేదపురాణశాస్త్రముల్, గుతుకముతో
భవత్పదముఁ గోరిభజించు మహాత్ముఁ బ్రోవ నీ,
యతులితభక్తిఁ బోలవు దయాకర శ్రీకర రాజ
శేఖరా. 53

ఉ. ఆటలచోటనైనఁ బరిహాసపుమాటలనైన నీటు
గాఁ, బాటలనైన భీతిఁగొని బాటలనైనను మాటి
మాటికిన్, నోటను నీదునామము వినోదముగాఁ
గొనిముక్తిబోటితోఁ, గూటములన్ సుఖింతుర
ట గోత్రసుతావర రాజశేఖరా. 54

చ. కలిబలిమిన్ రచించు ఘనకల్మషముల్ వహియించి
చెంగటన్, నిలిచి భజించుభక్తులను నీదు కృపా
రసవారిచేత ని, ర్మలినులఁ జేయుచుందువట
మానక మానుగనీనునట్టి గో, వులు దమవత్సల
న్వలెను భూరిదయాకర రాజశేఖరా. 55

ఉ. చారువిలాసహాసముఖసారససారమృదూక్తిమా
ధురీ, భారవిరాజమానరతిభావజభావజ్ఞచాతు
రీపరీ, తారభటీకటాహవనితాజనతావశులై
నితాంతసం, సారముఁ గోరి నిన్నుఁ గనఁజాలరు
మూఢులు రాజశేఖరా. 56

ఉ. కాలగతుల్ దలంచి భవకల్పితకార్యము లొం
దియున్నతీ, లోలురుగాక క్రోధ మద లోభము
లెల్లనణంచి కల్మషోన్మూలన మాచరించి సమ
బుద్ధివహించి భవత్పదాబ్జభ, క్తాళులు నిన్నుఁ
జెందుదురు హా పరమేశ్వర రాజశేఖరా. 57

ఉ. సాంబకృపావలంబ బుధజాతవినీతపరీతధీలతా,
లంబ నితాంతభక్తినుతిలాలసమోదయుతాంక

సక్తహే, రంబ త్రిశూలచాలనపరాజిత ఘోర
సురారిభీకరా, డంబ భవత్కథల్ శుభవిడంబన
లీశ్వర రాజశేఖరా. 58

చ. సలలితతావకాంఘ్రిజలజాతయుగాంచిత భక్తు
డల్లభూ, ర్తుల ధనదుర్మదాంధుల నుతుల్ విననొ
ల్లఁడు తా భజించునే, కొలఁది రసాలసాలమధు
కోమలపల్లవఖాదిమత్తకో, కిల చలపత్రపత్రము
లోకించుక శ్రీకర రాజశేఖరా. 59

చ. నరు లెవరేని నీదుభవనంబున కొక్కప్రదక్షిణం
బు సు, స్థిరమతితో నొనర్చి పదసేవకులై శివశంక
రా శివా, వర వరదా యటంచు బహుభక్తిఁ
బఠింపఁగ దండపాణిమం, దిరమదిగాంచ రెన్నఁ
డును ధీర మహేశ్వర రాజశేఖరా. 60

చ. అమితభవత్పదాబ్జభజనామృతపానవిశేషమత్తచి,
త్తము కలనైనఁగోరదుగదా ఖలసేవనలన్ వియ
న్నదీ, విమలతరంగమాలికల వేడుకతోడను
దూఁగురాజహం, సము జలరాశికేగునె వెసన్ప
రమేశ్వర రాజశేఖరా. 61

చ. హర త్రిపురాసురాంతక దయాకర శూలికపా
లమాలికా, ధర గిరిజాపతీ యనిసదా నుతి
సల్పెడు భక్తకోటిపా, దరజము మచ్ఛిరంబు
ననుదాల్తు నశేగకుఁడంచు జంకి కిం, కరులకుఁ

దెల్పుచుండునట కాలుఁడు శ్రీకర రాజశేఖరా.

ఉ. శంకర భక్తమానసవశంకర దుష్టనిశాటఘాట
నా, శంకర శంఖ పంకరుహ చక్ర హలాంకుశ
చాపముఖ్యరే, ఖాంకిత తావకాంఘ్రియుగ మా
దరలీల భజించునట్టి నీ, కింకరుఁ జేర రల్ల యమ
కింకరు లీశ్వర రాజశేఖరా. 63

ఉ. సారెకు ధీరులై సుగుణ సారతమీఱు భవత్క
థాసుధా, ధారలుఁ గ్రోలుచున్ చరణ దాస్య
ము సల్పెడువారి వారినిన్, జేరినవారి దారి
కినిఁ జేరకుఁ డంచు యముండు దూతలన్,దూరు
చుఁ బల్కుచుండు భవదూర దయాకర రాజ
శేఖరా. 64

ఉ. వారక సత్యదూరుల నివారితదర్ములఁ గర్మబా
బాహ్యులన్, ఘోరుల బ్రహ్మఘాతకుల గోఘ్ను
ల దుష్టుల దుర్మదాంధులన్,వారినిఁ జేరు వారిదరి
వారిని సారెకు మీఱి చీరఁగాఁ, జారులఁ బంచు
కాలుఁ డనిశంబు పరాత్పర రాజశేఖరా. 65

ఉ. లాలితభర్మనిర్మితవిలాసభవన్మణిమందిరస్థఘుం,టా
లపితధ్వనుల్ శ్రుతివిడంబనగా వినుచున్నవా
రల, కాళ్ల లులాయకంఠపరికల్పితఘూరిత
రోగ్రఘంటికా, జాలనినాదముల్ వినరు సారగు
ణాకర రాజశేఖరా 66

చ. లలిభవదుత్తమాంగపరిలంబితదివ్యజటానటద్ధునీ
కలితతరంగఘుంఘుమితక్రమనినాదము నాలకిం
చువా, రలును యమాలయాంగణవిరాజితవైత
రణీతరంగమా, లలఁ గలనైనఁ గాంచరు కలాకలి
తాదర రాజశేఖరా. 67

ఉ. ప్రాకట హేమచౌర్యముఖపాపకఠోరభుజంగపా
ళికిన్, గేకులు నీదునామఘనకీర్తనముల్ మధు
పానపాపకిం, పాకకుఠారధార లఘుభంజన నీదు
కథాభివర్ణనల్, చేకొనువారు దుష్కృతము
జెందరు శ్రీకర రాజశేఖరా. 68

ఉ. పట్టితి నీపదాబ్జములు భావుకలీల సమస్తసౌఖ్య
ముల్, ముట్టితి జన్మకర్మభవమోచన నీదుపదా
భిలాషినై, మట్టితి లోభమోహమదమత్సరరో
షనికాయ మిత్తిజేన్, గొట్టితి సర్వపాపముల
గోత్రసుతావర రాజశేఖరా. 69

చ. విడిచితి కర్మసంచయము వ్రేల్మిడి నీదుపదార్పణం
బుగాఁ,గడచితి పూర్వజన్మకృతకల్మషవారిధిశత్రు
వర్గమున్, బొడిచితి జ్ఞానచంద్రికను బూని మదిం
దమమంత వింతగాఁ, దుడిచితి మేరుచాపధర
దుర్జనభీకర రాజశేఖరా. 70

చ. జగమున జీవకోటి శతజాతులనొంది నరత్వ
మూను మా,నుగ నట విప్రజన్మముగొనున్నవా

పుణ్యముచేత శాస్త్రిరై, తగియును నిన్గన న్మది
నిదల్పక తా విడుచు న్బ్రియత్నహా, స్వగతసు
ధారసమ్మువలెఁ దత్త్వము శ్రీకర రాజశేఖరా.

చ. సురలు నిశాచరు ల్గలిసి సూటిగఁ బాటిలుదుగ్ధ
వార్ధి మం,థరగిరిచే మథింపఁగ నుదారహాలా
హాలముద్భవించి య,త్తఱి జగముల్ గలంచు
నెడ దానిని నీగళమంద నిల్పి శం,కరతను ముజ్జ
గంబులను గాచితి వీశ్వర రాజశేఖరా. 72

ఉ. కంజజముఖ్యఖేచరనికాయ మట న్భజియించి
మించి మృ,త్యుంజయ! తేనమోస్తు భవతోయ
ధినాధర! తేనమోస్తు స,ద్రంజక! తే నమోస్తు
నగరాజసుతాధిప! తే నమో స్తుతం, చంజలిజేసి
పల్కె విజయాకర శ్రీకర రాజశేఖరా. 73

చ. పరమమునీంద్రదేవగణపన్నగఖేచర సిద్ధసాధ్యకి
న్నరగరుడోరగాదిగణనాథపరీవృత రాజతాద్రి
మం,దిరమణిసింహపీఠయుత ధీరలసన్మృదులాం
కస,క్తస, ద్గిరివరకన్యకారచితగీతరసాదర రా...

ఉ. సారెలు మేళవించి విలసన్మణివీణలువూని తుంబు
రుం, డారయ నారదుండును లయాంచితసంగతి
గీతసాహితీ, సారముగా భవత్కథలు సారెకు
గాన మొనర్చి తత్సుధా, ధారలు గ్రోలుచుం
డుదు సదా జగదీశ్వర రాజశేఖరా. 75

చ. వితతకృపావలోకనసువీచిలసద్దరహాసచంద్రికల్,
గుతుక మొనర్చి సేవకచకోరముల న్విలసిల్లఁ
జేయఁగన్, సతతము నర్మవాక్కలితచాతురి
మీఱఁగ సర్వమంగళా, తతసరసోక్తుల న్మదము
గాల్చెదు శ్రీకర రాజశేఖరా. 76

చ. కరమణికంకణధ్వనులు గ్రాల సలీలసువర్ణదండ
చా,మరమున వీచుచో నలరి మంజులవాగ్రచ
నాచమత్కృతుల్,సరసహితోపదేశములు సల్పఁ
గఁ బొల్చు నిజాంకస,క్తశాం, కరినిఁ గటాక్షవీక్ష
లను గాంచు దయాకర రాజశేఖరా. 77

చ. కనకచిరత్నరత్నమయఘంటలు మ్రోయ నుడా
వు బర్వఁగా, కుసుమజీబాజియుక్ గదను గున్న
ను చాతరఖా మొదల్ రహిం,చు నడకల న్నటిం
చు గడుచోద్యపుఁ బుంగవరాడ్తురంగ మె,క్కిన
గజఁగూడి స్వారుల కొగింజను శ్రీకర రాజశేఖరా.

చ. అరయఁగ నొక్కబిల్వదళ మర్పణసేయు నితాం
తభ,క్తి సు,స్థిరమతి యంద్రముఖ్యులగు దేవతలం
డె చెలంగు సర్వదా, మురియుచుఁ దావకాం
ఘ్రిలను బూజలొనర్చిన సేవకుల్ భవ, ద్గిరినివ
సించు టబ్బురమె దివ్యధునీధర రాజశేఖరా. 79

చ. కరములు నీపదార్చనముఁ గన్నులు తావకది
వ్యమూ,ర్తి సు,స్థిరమతి నీకథామృతము దేహ

ము నీదగు సేవ జిహ్వ సా, దరముగ నీదుకీర్తనలు
తద్దయు వీనులు నీచరిత్రలన్, నిరతముగోరు నిర్ఝ
రధునీధర శ్రీకర రాజశేఖరా 80

ఉ. చల్లనినీకృపారసము సారెకుఁ గూఁతిమిమీఁఱ
నాపయిన్, జల్లినఁ జాలు పూర్వభవసంచితకల్మ
షతాపసంచయం, బెల్లనడంచెద న్ధృతిసహీనభవ
త్పదభక్తిబీజముల్, జల్లుచు నారుబెంచెదను
సారదయాకర రాజశేఖరా. 81

చ. పతితుఁడనయ్యు నీపతితపావననామ నమశ్శివా
యమం, త్రతరణిచేఁ దరింతునుగదా దురితామిత
వారిరాశి స,న్మతినిహసౌఖ్య మొందుటకు నాము
ది సందియ మొందనైతినో, సతతదయానిధీ! సుక
విసన్నిధి శ్రీకర రాజశేఖరా. 82

ఉ. శంకర సర్వసంపద లొసంగుము సంతసమొంది
శాంకరీ, పంకజగంధి దా నిడు నపారకృపామతి
నెల్లవిద్యలన్, గొంకక నట్టివేడుకను గోరిక లీరిక
లెత్త మిమ్ముని, శ్శంక భజించుచుందు నిఁక సాధు
జనాదర రాజశేఖరా. 83

ఉ. వేడుకనైన దాడిఁబడి వేదననైన ముముతువా
లితోఁ, గూఁడికనైన భక్తిఁ గొని కొల్చుచునైన
తపస్సమాధులన్, పీడకనైన శంకరపవిత్రచరిత్ర

యటంచుఁ బేర్కొనన్, దో డిఁక వారికౌదువు
కుతూహలమేదుర రాజశేఖరా. 84

చ. ఇహపరసౌఖ్యదాయకుఁడ వీవె యటంచు సదా
ముదంబునన్, రహిని భవత్పదాబ్జములు రంజన
మీఱ భజించి సమ్మదా, వహమగు నీకథామృ
తము వారక గ్రోలి సుఖించుచుంటి న, న్వహ
మును దత్సుఖంబుగోను వాంఛను శ్రీకర రా.

ఉ. దీనతలేనిజీవనము దివ్యకళామయమైన నీపద, ధ్యా
నము పూర్వజన్మ భవతారక తావకసత్కథాసుధా
పానము నిచ్చుట న్మది భవద్గతికి న్జనువేళ వేద
నల్, గాని నిరామయత్వ మొసఁగన్వలె శంకర
రాజశేఖరా. 86

ఉ. భాసురతావ కాంఘ్రివరపంజకపంజరమధ్యవ
ర్తిగాఁ, జేసెద నిష్ఠ మామకవశీకృతమానస
రాజకీరమున్, శ్వాసకఫాదిరోగములు వారక
కుత్తుకనొత్తువేళ నా, యాసముచేత నీస్మరణ
యాఁటటు లీశ్వర! రాజశేఖరా. 87

చ. సరసుఁడెఱుంగు సత్కవనసారము సారెకు సార
సోదరో, త్కరమకరందమానుట కుదారమధు
వ్రత మొప్పుగాక ద, ర్దురము సమర్థమా నె భవ
దూర! ధరాధరకన్యకావరా! సరసతగాంచు కా
వ్యరససారసుధాదర రాజశేఖరా. 88

చ. మదయుతుఁడ న్దురాగ్రహుఁడ మందుఁడ నైనను
సర్వవైభవా, స్పదమగు నీపదద్వయము భావన
సేయుచు నున్నవాఁడనో, సదయగుణాంబుధీ!
దురితసంఘమడంచి సమస్తసౌఖ్యసం, పదల నొసం
గుమీ పరిశుభ్రగుణాకర రాజశేఖరా. 89

ఉ. గౌళ బిళాహరీ శహన కాఫి కమాచి ముఖారి
నాట భూ, పాల మతాణ బేగడయు భైరవితోడి
వరాళులన్ శ్రుతుల్, మేళనచేసి ఱాల్గరఁగ మెం
డుగనీపయి సత్కృతుల్ సదా, బాళినిరంగు రక్తిఁ
దగ బాడుదు శ్రీకర రాజశేఖరా. 90

చ. సరసకలాకలాప విలసత్కవివర్ణ్యమహాద్విలాస
సుం, దర కరుణారసార్ద్రసముదారకటాక్ష భృదీ
క్షణాతి భా, సురముఖమందహాస పరిశోభితహా
ర్మ్యవిరాజమానస, ద్వరగృహ వాకతిప్పపుర
వాస! మహేశ్వర రాజశేఖరా. 91

చ. గురుతరభక్తి భక్తజనకోటి నితాంతము సేవ
సల్పఁగాఁ, బరమకృపామతిన్ దగుశుభంబు
లొసంగి యభీష్టసంపదల్, గురియుచు బార్వతీ
పతినిఁ గూడి సుఖించుచు వాకతిప్పమం, దిరమున
నిల్చి పొల్చునగధీర మహేశ్వర రాజశేఖరా.

ఉ. ఘనుఁ డతినీచుఁ జేరి మెలఁగన్ ఘనమంతదొలం
గు నీచుఁ డా, ఘనునెడ బాయకున్కి ననఘాఘన

మొందు నిజంబు నావచే, తను శిలలెన్నియో జల
ధిదాఁటును సూత్రము సూనరాజితోఁ, బనుపడి
యుత్తమాంగమున భాసిలు శ్రీకర రాజశేఖరా.

ఉ. త్రోవఁ దొలంగి దుర్గతులఁ దూగి వధూజన
మోహ మద్యమున్, ద్రావి ప్రమత్తుఁడౌట విత
తంబగు సంసరణాటవిన్ సదా, తా వసియించు
మూఢుఁడు కదర్యజరామృగరాజుచేతఁ గో, ల్పో
వు టెఱుంగలేడు నతభూరికృపాకర రాజశేఖరా.

చ. శతధృతివాసవాదుల కసాధ్యము నీదుమహాత్వ
మెన్న, దుర్మతులకు మా కశక్య మనుమాట లి
కేల భవన్నుతిన్ బవి, త్రత సరిగాఁ దలంచెద
సుధారసమానుటచే సురల్ గుళ, ప్రతతిఁ బవి
త్రమాటగని భక్తజనాదర రాజశేఖరా. 95

చ. జనకుఁడ వీవె శంకర నిజంబు ధరాధరరాజపుత్రి
మ, జ్జనని పురాణదంపతులు సారకృపామతులైన
మీరు పెం, చిన తనయుండనౌట నుతిచేసితి
తప్పులు గాచి ప్రోచి భూ, జననుత భక్తిముక్తుల
నొసంగుఁడు శ్రీకర రాజశేఖరా. 96

చ. సురుచిరసత్యవోలుకులజుండను వేంకటరాయపు
త్రుఁడన్, ధరణిని సుందరాహ్వయుఁడఁ దద్దయు
మంత్రివరుండ శాంకరీ, వరపరిలబ్ధసారమృదు

వాక్కలితాతతగీతసాహితీ,పరిచయుఁడన్ భవ
చ్చరణభక్తుఁడ శ్రీకర రాజశేఖరా. 97

ఉ. సమ్మతిమీఱ నీశతకసారము గోరి పఠించుచున్న
వా, రిమ్మహి వస్తువాహనమణీభధరారమణీయ
భోగభా, గ్యములనొంది పొందికల నారవితార
కమున్ సుఖించి ని,క్కమ్ముగఁ బుత్రపౌత్రులను
గాంత్రు మహేశ్వర రాజశేఖరా. 98

ఉ. మంగళమందు మానిజనమానితపాదసరోజ నీ
కిదే, మంగళమందుఁ గావ్యరసమార్దవగీతవిలోల
నీకిదే, మంగళమందు చారుతరమంజులసత్యసు
భాష నీకిదే, మంగళమందు సాధుజనమానససం
చర రాజశేఖరా. 99

చ. హర గిరిజామనోహర సురాద్రిశరాస మహేశ
సాంబ శం, కర పరమేశ్వరా గరళకంధర భూత
పతీ మహానటా, సురగిరిచాప భూతిధర శూలి
గిరీశ భవా మహేశ్వరా, పురహర దేవదేవ పరి
పూర్ణదయాకర రాజశేఖరా. 100

శ్రీరాజశేఖరశతకము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1926

శతకములు.

ప్రతి 1-కి		రూ.	అ.
ఆంధ్రనాయకశతకము	...	0	4
ఒంటిమెట్టరఘువీరశతకము	...	0	2
కలువాయిశతకము, సటీక	...	0	4
కవిచౌడప్పశతకము	...	0	2
కాళహస్తిశతకము	...	0	2
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0	2
,, శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యగారిది		0	4
కాంతాలలామశతకము	...	0	4
కుమారీశతకము, సటీక	...	0	3
కుక్కుటేశ్వరశతకము	...	0	3
కృష్ణశతకము	...	0	2
చంద్రశేఖరశతకము	...	0	2
చిత్తబోధశతకము, సటీక	...	0	3
జగన్నాయకశతకము	...	0	2
దాశరథీశతకము, సటీక	...	0	4
దేవకీనందనశతకము	...	0	2
నారాయణశతకము	...	0	2
నృసింహశతకము	...	0	3
ప్రసన్నరాఘవశతకము	...	0	3
భద్రాద్రిరామశతకము, పావులూరి మల్లనకృతము		0	2
భాస్కరశతకము, సటీక	...	0	4
మానసబోధశతకము, సటీక	...	0	3
మారుతిశతకము	...	0	2
రామలింగేశశతకము	...	0	3

		ప్రతి 1-కి రూ.	అ.
రామతారకశతకము	...	0	4
రామప్రభుశతకము	...	0	2
రామరాఘవశతకము	...	0	2
రామరామశతకము	...	0	2
వృషాధిపశతకము	...	0	2
వేణుగోపాలశతకము	...	0	4
శివముకుందశతకము	...	0	2
శిఖినరసింహశతకము, (శకునశాస్త్రము)	...	0	4
సదానందయోగిశతకము	...	0	2
సర్వేశ్వరశతకము	...	0	2
సంపఁగిమన్నశతకము	...	0	2
సింహాద్రినారసింహశతకము	...	0	3
సుమతిశతకము, సటీక	...	0	3
సూర్యనారాయణశతకము	...	0	2
చెన్నమల్లుసీసములు	...	0	2
రాజలింగశతకము	...	0	4
రఘుతిలకశతకము	...	0	2
మహిషాసురమర్దనిశతకము	...	0	2
ఉద్దండరాయశతకము	...	0	2
గొట్టుముక్కులరాజగోపాలశతకము	...	0	2
రుక్మిణీపతిశతకము	...	0	2
జ్ఞానప్రసూనాంబికాశతకము	...	0	2
ముకుందశతకము	...	0	2
శివశతకము	...	0	2
రమానాయకశతకము	...	0	2

		ప్రతి 1-కి రూ.	అ.
భక్తచింతామణిశతకము	...	0	2
సీతాపతిశతకము	...	0	2
మహిజమనోహరశతకము	...	0	2
రాజశేఖరశతకము	...	0	2
రంగేశశతకము	...	0	4
మాధవశతకము	...	0	2
కామేశ్వరీశతకము	...	0	2
విశ్వనాథశతకము	...	0	4

పెద్దచ్చుశతకములు.

కాళహస్తిశతకము	...	0	1
కుమారీశతకము	...	0	1
కృష్ణశతకము	...	0	1
దాశరథీశతకము	...	0	1½
నారాయణశతకము	...	0	1
నృసింహశతకము	...	0	1
ప్రసన్నరాఘవశతకము	...	0	1½
భాస్కరశతకము	...	0	1½
మానసబోధశతకము	...	0	1½
రామలింగేశశతకము	...	0	1½
రామరామశతకము	...	0	1
శిఖినరసింహశతకము, (శకునశాస్త్రము)	...	0	1
సుమతిశతకము	...	0	1

వచనగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము వేంకటరంగశాస్త్రికృతము ...	6	8
డిటో 3 సంపుటములు ...	7	0
గురుజాడ శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	3	8
ద్వాదశోపనిషత్తులు, సంస్కృతమునకు సరియైన తెనుఁగు వచనము ...	3	0
యజుర్వేదకథాసంగ్రహము ...	0	8
కామధేనువుకథ ...	0	2
శ్రీ వివేకానందవిజయము ...	1	12
ప్రాచీనదేశచరిత్రలు ...	1	12
పతివ్రతలచరిత్ర ...	1	8
వీరాంగనలు ...	0	12
నవనాథభక్తులచరిత్ర, శ్రీబచ్చురామన్నగారు ...	2	0
భారతరమణీమణులు, ప్రథమభాగము ...	0	12
డిటో రెండవభాగము ...	0	8
శ్రీమహాభక్తవిజయము, చిత్రపటములతో ...	4	0
నీతిచంద్రిక, శ్రీ చిన్నయసూరిగారిది ...	0	8
పంచతంత్రము, వచనము, సులభశైలి ...	0	8
హితోపదేశము, సులభశైలి ...	0	12
సంగ్రహరామాయణము, శ్రీ శేషాద్రిశర్మగారిది	0	10
సంగ్రహభారతము ,, ...	1	0
తెనాలిరామలింగనికథలు, జీవితము ...	0	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

శ్రీతులసీదాసరామాయణము,

ఆంధ్రవచనము.

ఈగ్రంథము ఉత్తరహిందూస్థానములో మహావిఖ్యాతిగాంచిన శ్రీతులసీదాసనెడి మహాత్మునిచే హిందీభాషలో భక్తిరసభరితముగ రచింపఁబడినది. ఇది సమస్తకావ్యగుణములకాకరమై విషయమునుబట్టి సర్వోపనిషత్సారమనఁదగియున్నది. ఈగ్రంథము నొక్కసారి వినినను ఎట్టిఆక్షరశూన్యునకైనను ఎట్టి శుష్కహృదయునకైనను భక్తిరసముపుట్టి పొంగిపొరలి ప్రవహించునని చెప్పుట అతిశయోక్తి కాదు. ఇట్టిగ్రంథము మన తెనుఁగుభాషలో లేకుండుట యవమానకరమని తలఁచి ప్రకృతము తెనుగుభాషలో మృదుమధురశైలిని మూలగ్రంథములోనిభావము లేమియు విడనాడక వ్రాయఁబడినది. అచ్చటచ్చట పాఠకమహాశయులహృదయమునకై తులసీదాసువారి మూలగ్రంథములోని చౌపాయ్, సోరథా, ఛాంద్ అనుమనోహరగీతములుగూడఁ బొందుపఱుపఁబడియున్నవి. ఈగ్రంథము ప్రతిపదభక్తిరసాలంకృతమును, సర్వమతశ్లాఘాపాత్రమును అయియుండు ననుటకు సందియములేదు.

బాలకాండము ప్రతి 1-కి రూ. 2 8

తక్కిన కాండలు అచ్చగుచున్నవి త్వరలో వెలువడును.

ధ్రువోపాఖ్యానము, టీకాతాత్పర్యసహితము 0 8

అంబరీషోపాఖ్యానము డిటో 0

భక్తిరసశతకసంపుటము.

మొదటివాల్యము.

భక్తిరసశతక మొదటిసంపుటములో భక్తిరసోద్బోధకము లగు ఈక్రిందిశతకములను చేర్చి ముద్రించితిమి. శతకము లన్నియుం నిర్దుష్టముగ మనోహరముగ ముద్రింపఁబడి విపులము లగు పీఠికలతో నలరారుచున్నవి. 1 వృషాధిపశతకము, 2 చెన్నమల్లుసీసములు, 3 సర్వేశ్వరశతకము, 4 ఒంటిమిట్టరఘువీరశతకము, 5 దేవకీనందనశతకము, 6 నారాయణశతకము, 7 దాశరథిశతకము, 8 సింహాద్రినారసింహశతకము, 9 కృష్ణశతకము, 10 మాతృశతకము, 11 ఉన్నవరాజగోపాలశతకము, 12 మానసబోధశతకము, 13 చిత్తబోధశతకము, 14 ఆంధ్రనాయకశతకము, 15 ప్రసన్నరాఘవశతకము, 16 రామతారకశతకము, 17 రామరాఘవశతకము, 18 రామప్రభుశతకము, 19 భద్రాద్రిరామశతకము, 20 మారుతిశతకము. ప్రతి 1-కి రు. 2 0 0

భక్తిరసశతకసంపుటము.

రెండవవాల్యము.

ఇందు 1 సూర్యనారాయణశతకము, 2 రాజలింగశతకము, 3 రఘుకులతిలకశతకము, 4 మహిషాసురమర్దనిశతకము, 5 ఉద్దండరాయశతకము, 6 గొట్టిముక్కల రాజగోపాలశతకము, 7 రుక్మిణీపతిశతకము, 8 జ్ఞానప్రసూనాంబికాశతకము, 9 ముకుందశతకము, 10 శివశతకము, 11 రమానాయకశతకము, 12 భక్తచింతామణిశతకము, 13 సీతాపతిశతకము, 14 మహిజమనోహరశతకము, 15 పార్థసారథిశతకము, 16 రాజశేఖరశతకము, 17 రంగేశశతకము, 18 మాధవశతకము, 19 కామేశ్వరీశతకము, 20 విశ్వనాథశతకము. ప్రతి 1-కి రు. 2 0 0

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, మదరాసు. ఈ.

END OF TITLE